
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.3 ; కనిష్ఠం 24.7



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

సోమవారం 18 ఆగస్టు 2025





పెండల్‌వాడలో పెన్‌గంగా బ్యాక్ వాటర్‌లో మునిగిన సోయా పంటలు

ముంచెత్తిన వరదలు

- జైనత్, బేల మండలాల్లో 20వేల ఎకరాల్లో నష్టం
- ప్రాజెక్టు నీరు విడుదలే ప్రధాన కారణం
- ఆందోళనలో జైనత్, బేల మండలాల రైతులు

జిల్లాలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు పంటలను ముంచెత్తాయి. జైనాథ్ మండల సరిహద్దులో గల పెన్‌గంగా నది ఉగ్రరూపం దాల్చింది. వరద ధాటికి జైనథ్ ఉమ్మడి మండలంలోసుమారు 20 వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. పత్తి, సోయా, కంది పంటలు నీట మునిగిపోయి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జైనథ్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): జైనథ్ ఉమ్మడి మండలంలోని సాత్నాల, బోరజ్, జైనథ్ పరిధిలోని ఆయా గ్రామాల్లో రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా భారీవర్షం కురుస్తోంది. దీంతో ఆయాగ్రామాల వాగులు, వంకలు చెరువులు కుంటలు జలకళను సంతరించుకున్నాయి. మండల సరిహద్దున గల పెన్‌గంగా నది వరదతో ఉగ్రరూపం దాల్చింది. దీంతోపాటు సాత్నాల నది ఉధృతంగా ప్రవహించడంతో తర్నం లోలెవల్ బ్రిడ్జి వద్ద గత రెండు రోజులుగా రాకపోకలు స్తంభించాయి. జైనత్ మండలంలోని పెన్‌గంగా ముంపు గ్రామాలైన కోరట, అకోలి, కెరగామ, కామాయి, డొల్లార, పెండల్‌వాడ, సాంగ్వికౌట, కరంజి కాప్రీ, బహాదూర్‌పూర్, కరంజి, కాప్రీ, ఉమ్రి గ్రామాలలో రైతులు వేసిన పత్తి, సోయా, కంది తదితర పంటలు నీట మునిగాయి. సుమారు 10 వేలకు పైగా ఎకరాల్లో పంటనష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు బేల మండలం పెన్‌గంగా వరద ముంపు గ్రామాలైన బెదోడ, కారెగావ్, కాప్సీ, మణియార్‌పూర్, సాంగిడి, కాంగార్‌పూర్, కొబ్బుర్, మాంగ్రూడ్ గ్రామాల్లో రైతులు వేసిన పత్తి, సోయా, కంది, జోన్న పంటలు పెన్‌గంగా వరదకు పూర్తిగా దెబ్బతిన్నాయి. గ్రామాల్లో 15వేల (మిగతా 6వ పేజీలో)

పెన్‌గంగా నది ఉగ్రరూపం

- ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహం
- నదీ పరివాహక ప్రాంతంలోని పంటలను ముంచెత్తిన బ్యాక్‌వాటర్
- పెన్‌గంగా వరదల ముంపుతో అన్నదాతల ఆందోళన



ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్‌గంగా నది

ఆదిలాబాద్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): రెండురోజులుగా ఆదిలాబాద్ జిల్లా ఎగువనున్న మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతిభారీ వర్షాలకు ఆదివారం పెన్‌గంగా నదికి వరద ప్రవాహం పెరిగి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో నదీపరివాహక ప్రాంతంలోని గ్రామాలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాసరిహద్దు మండలాలైనా తాంసి, భీంపూర్, జైనథ్, బేలలో నదివైపు పశువుల కాపరులు రైతులు ఎవరూ వెళ్లవద్దంటూ అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. మహారాష్ట్రలో ఉన్న ఈసాపూర్ డ్యాం వరద గేట్లను ఎత్తడంతో పెన్‌గంగా నదికి భారీగా వరద తాకిడి (మిగతా 6వ పేజీలో)

వర్ష ప్రభావిత ప్రాంతాల్లో చర్యలు

- పలు కాలనీలలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్, ఎస్పీ



నార్నూర్‌లో వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

ఆదిలాబాద్‌టౌన్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో ప్రభావితమైన ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. పట్టణంలోని పలు వర్షప్రభావిత కాలనీలలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పర్యటించారు. స్థానిక హ్యాండిక్యాప్ కాలనీ, జీ.ఎస్ ఎస్టేట్‌ను సందర్శించి స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను పరిశీలించారు. ఇళ్లల్లోకి వరద చేరి ఇబ్బందులు పడుతున్న వారితో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. వర్షాకాలంలో వరద నీరు రావడంతో ఇబ్బందులు తప్పడం లేదని జీ.ఎస్ ఎస్టేట్ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా. శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వరదల కారణంగా అనేక కాలనీల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు తగు సూచనలుచేశారని పేర్కొన్నారు. లోలెవెల్ వంతెనల వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ప్రతీ చిన్నవాగు వద్ద ఇద్దరు పోలీసులను నియమించామని, ఎన్‌డీఆర్‌ఎఫ్, డీడీఆర్‌ఎఫ్ బృందాలు సైతం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా యని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు ఉన్నారు.

వర్షాలు కురుస్తున్నా వైద్యం అందించాలి

నార్నూర్: భారీ వర్షాలు కురుస్తున్న వైద్య సిబ్బంది అప్రమత్తం ఉంటూ గ్రామాల పర్యటించి రోగాలు బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి కలెక్టర్, వైద్యాధికారి ఆదేశించినట్లుగా నార్నూర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు జితేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నార్నూర్, నాగల్‌కొండ, మలుకుగూడ, తాడిహత్నూరు, గుంజాల గ్రామాలు ఆర్‌ఎఫ్‌ఎస్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి తులసిదాస్, హెల్త్ సూపర్‌వైజర్‌చవాన్ చరణ్ దాస్, సత్య, ప్రియాంక, శిలా, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

- డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి



పంటలను పరిశీలిస్తున్న నాయకులు

భీంపూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): వరద ముంపునకు గురై నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బోథ్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌తో కలిసి మండలంలోని పిప్పల్‌కోటి, నిపాని, గోన, ధనోరా, భీంపూర్ వరద ముంపునకు గురైన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. వారితో ఆత్మ చైర్మన్ కామన్ అశోక్, నాయకులు దాసరి రమేష్, కళ్యం శ్రీనివాస్‌రెడ్డి, నరేష్ యాదవ్, జల్గిరి మల్లేష్, తదితరున్నారు.

గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి: ఎస్పీ

ఆదిలాబాద్‌టౌన్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, మండప నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు మండప నిర్వహణకు సంబంధించిన ఆన్‌లైన్ వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://పీఎంఎల్‌ఐసీఈపీంఆర్‌టీఏఎల్.టీఎస్‌పీఎంఎల్‌ఐసీఈ.జీంవీ.ఐఎన్/ఐఎన్‌డీఈఎక్స్‌హెచ్‌టీఎంలో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలను అందులో పొందుపర్చాలని సూచించారు. కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు, చిరునామా పూర్తిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. మట్టి ప్రతిమలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్100కు సంప్రదించాలని తెలిపారు.

నేడు గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం

గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు చర్యలో భాగంగా గణపతి మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో సోమవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎస్పీ అఖిల్‌మహాజన్ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

డీజేలకు అనుమతి లేదు : సీఐ

భీంపూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండప నిర్వాహకులతో ఆదివారం జైనథ్ సీఐ సాయినాథ్, భీంపూర్ ఎస్ఐ పేర్‌సింగ్ నాయక్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ల కోసం ఆ శాఖ నుంచి అనుమతులు తీసుకోనున్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలకు అనుమతి లేదని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సాయినాథ్

పత్తి పంటలను పరిశీలించిన ఏవో



పత్తి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

జైనథ్, ఆగస్టు17(ఆంధ్రజ్యోతి): వర్షాలతో కాల్వల నుంచి వచ్చిన మురుగు నీటిని పంటపొలాల్లో నిల్వ ఉండకుండా చూసుకోవాలని బోరజ్ మండల ఏఓ అస్రఫ్ అన్నారు. ఆదివారం మండలంలోని పెండల్‌వాడలో వరదలో గల పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీరు బయటకు పంపాలని అన్నారు. వేరుకుళ్లు తెగుళ్లు రాకుండా ఆక్సీక్లోరైడ్ 3 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి మొక్క మొదలు చుట్టూ పోయాలని అన్నారు. కార్యక్రమంలో పెండల్‌వాడ ఏఈఓ ఎండీ తౌసిఫ్, రైతులు ఉన్నారు.

నేటి ప్రజావాణి రద్దు: కలెక్టర్

ఆదిలాబాద్‌టౌన్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 18, 19 తేదీల్లో అల్పపీడనం కారణంగా భారీవర్షాలు కురుస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నెంబర్ 1800425 1939ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: కాంగ్రెస్



పంటలను పరిశీలిస్తున్న సుగుణ

ఉట్నూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): వరదతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. మండలంలోని పులిమడుగు ప్రాంతంలో శనివారం కురిసిన భారీవర్షాలకు నష్టం వాటిల్లిన పంటలను ఆమె ఆదివారం పరిశీలించారు. వరద ముంపునకు గురైన జొన్న, పత్తి, కంది పంటలు నీట మునిగాయని అన్నారు. ఈ పరిణామాలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ రైతులను పరామర్శించి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. పంటల నష్టంతో రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఇన్‌చార్జీ మంత్రి జూపల్లికృష్ణారావు ఉమ్మడిజిల్లాలోని కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రైతులు కష్టపడి పండించిన పంటలు ఒక్క వానతో నీటి మునగడం దురదృష్టకరమని, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో అండగా ఉంటుందని సుగుణ క్క హామీఇచ్చారు. సుగుణక్క వెంట పులిమడుగు మాజీ సర్పంచ్ సరితశ్రీనివాస్‌జాదవ్, మాజీ ఎంపీటీసీ శారదబలిరామ్‌రాథోడ్, గ్రామపెద్దలు రాంజీరాథోడ్, యూత్ నాయకులు అవినాశ్, ఆడే ప్రవీణ్, ఆడే వికాస్, తదితరులున్నారు.

ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- సీఐ వెంకటేశ్వర్లు

బజార్హత్నూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): వినాయక ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బోథ్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో యువజన సంఘాలు, మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పోలీసులు సూచించిన వెబ్ సైట్‌లలో మండపాల వివరాలు నమోదు చేయాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. వినాయక నవరాత్రుల్లో అధిక శబ్దాలతో డీజేలకు అనుమతి లేదని, అత్యవసర సమయాల్లో 100కు సంప్రదించాలని వివరించారు. కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ అరణ్య రోదన

- అనుమతులు లేక అడవి బిడ్డలకు అవస్థలు
- దశాబ్దాలు గడిచిన దశమారని గిరిజనులు
- అటవీ శాఖ అనుమతుల అడ్డంకులు
- గుంతలమయంగా మంచిర్యాల రోడ్డు



నర్సాపూర్(జె) వాగుపై వంతెన లేక వరద నీటిలో నుంచి వాగు దాటుతున్న గిరిజనులు



అధ్వానంగా మంచిర్యాల రహదారి

ఉట్నూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): 'అటవీ అనుమతులు లభించవు. ఆదివాసులకు అవస్థలు తప్పవు' అన్న చందంగా ఉట్నూర్ ఏజెన్సీలోని అడవి బిడ్డల పరిస్థితులు తయారయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ గ్రామీణ ప్రాంతాల గిరిజనులకు రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. ఖానాపూర్ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాల్లేక గ్రామీణులు అనేక కష్టాలు పడుతున్నారు. ప్రజలకు రోడ్లు, కరెంట్, విద్య, వైద్యం సౌకర్యాలకు నోచుకోవడం లేదు.

అటవీ శాఖ అనుమతులు అడ్డంకులు

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కనీస అవసరాలు తీర్చే రోడ్లకు అటవీశాఖ అడ్డంకిగా మారింది. ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (దమ్మన్నపేట) గ్రామం దంతనపల్లి ప్రధాన రోడ్డు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈరోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 2018లో రూ.20కోట్లు మంజూరుచేసింది. పనులు ప్రారంభమై 8ఏళ్లు కావస్తున్న ఇంకా రోడ్డు పూర్తికాలేదు. ఈ రోడ్డుపై ఉన్న మూడు వాగులు ఉన్నాయి. రెండు వాగులు నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు రాకపోగా ఒక వంతెనతోపాటు అర కిలోమీటర్ రోడ్డు నిర్మాణాన్ని అటవీశాఖ పరిధిలో ఉందంటూ అధికారులు అడ్డుకున్నారు. ఫలితంగా ప్రతీయేటా వర్షాకాలంలో అడవీ బిడ్డలకు అవస్థలు తప్పడం లేదు. ఇదేకాకుండా మండలంలోని వంకతుమ్మ వాగుపై వంతెన నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదు. 2013లో ఈప్రాంతంలో వంకతుమ్మ, రాజంపేట, గ్రామాలకు రోడ్ల సౌకర్యం కలిగేలా ఐటీడీఏ ద్వారా లక్షలు వెచ్చించి మట్టి రోడ్లు నిర్మించారు. కొన్నిచోట్ల చిన్న కాలువలపై సిమెంట్ పైపులతో కల్వర్టులు నిర్మించారు. వాటికికూడా కురుస్తున్న వర్షాలకు గోతులు పడ్డాయి. ప్రతీయేటా వర్షాకాలంలో 4నెలలపాటు ఈ ప్రాంత గిరిజనులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఏ అవసరం వచ్చినా ఉట్నూర్ పట్టణంపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులు ప్రాణాలకు తెగించి పారుతున్న వాగు నీటి నుంచి నుంచి దాటి ఉట్నూర్ వైపు వస్తున్నారు. ఈ రెండు గ్రామాలకు చెందిన గిరిజనులు తమ ద్విచక్ర వాహనాలు, ఆటోలను వంతెనకు గంగాపూర్ వైపు ఉన్న ఒడ్డుపై చెట్టు పొదలమాటున పెట్టిఇళ్లకు వెళ్లిపోతున్నారు. వీరి సమస్య పరిష్కారం కావాలంటే (మిగతా 6వ పేజీలో)



బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

తలమడుగు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని చర్చి కాలనీలో ఇళ్లలో నీరుచేరి వంట సామగ్రి తడిసిపోవడంతో బాధితులకు రైతువేదికలో వసతి కల్పించారు. మండలానికి చెందిన పిడుగు అభిరామ్ రెడ్డి, సంజీవరెడ్డిలు బాధితులకు రూ.25వేలతో నితావ్యసరుకులు అందజేశారు. అలాగే బాధితులకు తహసీల్దార్ రాజమోహన్ ఒక్కొక్కరికి 10కిలోల చొప్పున 25కుటుంబాలకు బియ్యాన్ని పంపిణీ చేశా రు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, ఆర్ఐ అశోక్, రోహిదాస్, జూనియర్ అసిస్టెంట్ సా యి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు కాటేపల్లి సునీత రెడ్డి, మైనారిటీ యూత్ నాయకులు వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తే చర్యలు



పట్టుకున్న నాటుసారా సరుకులతో సీఐ జుల్ఫీకర్ అహ్మద్, సిబ్బంది

ఇచ్చోడ,ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నాటుసారా విక్రయించినా, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ అన్నారు. మండలంలోని బాబ్జీపేట్‌లో కొందరు వ్యక్తులు అక్రమంగా గుడుంబా తయారీచేసి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు బాబ్జీపేట్‌లో ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో జాదవ్ లక్ష్మి గుడుంబా అమ్ముతూ పట్టుబడడంతో ఆమె వద్ద నుంచి 5లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఆమె కిరాణ దుకాణాన్ని తనిఖీ చేయగా 300 కిలోల నల్లబెల్లం, 9కిలోల పటికను గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. వీరిద్దరిపై కేసునమోదు చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో సిబ్బంది విజయలక్ష్మి, బాపురావ్, కార్తీక్, మౌనిక, సంధ్యారాణి, అరుణ ఉన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

మావల, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): వరదలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని బోరంచు శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తలమడుగు మండలం సు ంకిడి గ్రామంలోని బాధితులను ఆయన ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. ఇచ్చారు. వారివెంట శ్రీనివాస్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, నలిమెల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, అక్షయ్, దినేష్, వినాయక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ అరణ్య రోదన

(5వ పేజీ తరువాయి)

ఉట్నూర్ పట్టణానికి సమీపంలో ఉన్న రాంపూర్ గ్రామానికి వెళ్లే గిరిజనుల కోసం వేణునగర్ మీదుగా రోడ్డు నిర్మించాల్సి ఉంటుంది. అలాగే మండలంలోని రాజులమడుగు, శాంతాపూర్, కన్నాపూర్ మత్తడిగూడ, కామాయిపేట్ గ్రామాలకు వాగులపై వంతెనలు నిర్మించాల్సి ఉంటుంది. ఇంద్రవెల్లి మండలంలోని మామిడిగూడ, జండగూడ, చితబట్ట, గోపాల్పూర్, సిరికొండ ను ంచి వాయిపేట, రిమ్మ, భీంపూర్ లక్ష్మంపూర్, పొచంపల్లి ప్రాంతాలకు రోడ్డు అంతంత మాత్రమే ఉన్నాయి. కడెం మండలం నుంచి అల్లంపల్లి, గంగాపూర్ రోడ్డు అధ్వానంఉన్నాయి. కడెం మండలంలోని డ్యాంగూడకు రూ.1.20 కోట్లతో రోడ్డు మంజూరు కాగా అనుమతులు లభించ లేదు. అదే విధ ంగా రాయదారి నుంచి పొచంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.2.20కోట్లు మంజూరు కాగా మూడున్నర కిలో మీటర్ల రోడ్డు పనులకు అటవి శాఖ అనుమతులు ఇవ్వలేదు.

● **గుంతలమయంగా మంచిర్యాల రోడ్డు...**

ఉట్నూర్ నుంచి మంచిర్యాల వైపు వెళ్లే రహదారి గుంతమయం కాగా మరమ్మత్తులకు అటవి అనుమతులు లభించడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. గత కొన్నేళ్ల నుంచి కురుస్తున్న వర్షాలకు ఉట్నూర్ నుంచి మంచిర్యాల వైపు వెళ్లే ప్రధాన రహదారి దంతనపల్లి, బీర్సాయిపేట్, ఉడుంపూర్, ప్రాంతాలలో పూర్తిగా చెడిపోయింది. గత మూడేళ్ల క్రితం రోడ్డు మరమ్మత్తుల ఓసం రూ.20లక్షలు మంజూరు కాగా మరమ్మత్తులు ఒక సైతం కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలో ఉందని అటవి శాఖ అడ్డుకుంది. దీంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదు. పలుమార్లు ఉట్నూర్ మండల ప్రజా ప్రతినిధులు కొందరు బీర్సాయిపేట వద్ద రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. దీంతో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆదేశాల మేరకు అధికారులు అక్కడక్కడ చిన్న చిన్న ప్యాచ్ వర్క్‌లు చేసినప్పటికి ఇటీవల కురిసిన వర్షాలకు మళ్లీ రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల రోడ్లకు, వాగుల పై వంతెనల నిర్మాణాలకు అటవి శాఖ అనుమతులు ఇవ్వాలని గిరిజన ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వాలు మారిన మారని పరిస్థితి...



● **సిడాం కిషన్, రాజంపేట**

పాలకులు మారుతున్న మా పరిస్థితి మారలేదని రాజంపేట గిరిజను లు పేర్కొంటున్నారు. ప్రతియేటా వర్షాకాలంలో నాలుగు నెలల పాటు ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులు ఇవే అవస్థలు దశాబ్దాలుగా ఎదుర్కొంటు న్నాం.

ప్రాణాలకు తెగించి వాగుదాటుతున్నాం

● **మడావి రాంబాయి వంకతుమ్మ**

వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాల గుర్తించి పారుతున్న వరద నీటిలో నుంచి ఒడ్డుకు చేరుకుంటున్నాం. నిత్యవసర సరుకులతో పాటు, వైద్య సౌకర్యం కోసం కూడా వాగునీటి నుంచి దాటి రావాల్సిందే. వాగుదాటి రాలేని వారు నాటు వైద్యం అందుకుంటు జీవిస్తున్నారు. వ్యాధులు వస్తే వంకతుమ్మ, రాజంపేట గిరిజనులు నాటు వైద్యమే ఆశ్రయిస్తున్నారు.

ఒక వంతెన పూర్తి చేయాలి



● **రాధాబాయి నర్సాపూర్ జె**

తమ గ్రామానికి మూడు వాగులు ఉంటే రెండు వాగుల పై వంతెనలు నిర్మించారు. ఒక వాగు పై వంతెన నిర్మించక పోవడం వల్ల రవాణా కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రవహించే వాగు దాటి కాలినడకన దంతన్‌పల్లికి వెళ్లి తమ అవసరాలు తీర్చుకుంటున్నాం. మూడు గ్రామాల గిరిజనులకు లాభం ఉంటుంది.

అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నాం



● **వెడ్మబొజ్జుపటేల్, ఎమ్మెల్యే ఖానాపూర్**

ఖానాపూర్ నియోజక వర్గంలోని మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించడానికి అటవి శాఖ అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నాం. ముఖ్యమంత్రి అటవి శాఖ మంత్రి దృష్టికి రోడ్ల సమస్యలు తీసుకువెళ్లాం. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు ఇస్తే రాష్ట్ర అటవీ శాఖ అనుమతులు లభిస్తాయి.

విద్యార్థికి సన్మానం



సన్మానిస్తున్న భోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ , ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): విద్యలో రాణిస్తున్న రాథోడ్ హిమబిందును ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. ఇచ్చోడ మండలంలోని దేవుల్ నాయక్ తాండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాథోడ్ ప్రవీణ్ కూతురు రాథోడ్ హిమబిందు ఎన్ఐటీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దేశంలో 3 వేల ర్యాంక్ సాధించినందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రిమ్స్ ఆసుపత్రిలో ఎంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న అనిల్ అభిమాని రాథోడ్ హరికృష్ణ, ట్రావెల్ ఫోటోగ్రఫర్ అనిల్ అభిమాని రాథోడ్ యువరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ చదువులో రాణిస్తున్న మీరు మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆశీర్వదించారు. పిల్లలకు గొప్ప చదువును అందిస్తున్న రాథోడ్ ప్రవీణ్‌కు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించారు.

సీవోఈ మార్పును ఖండిస్తున్నాం

నేరడిగొండ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికలు ఉట్నూర్ (గిరిజన సంక్షేమ కళాశాల బాలికల)ను సీవోఈగా మారుస్తూ సర్క్యులర్ జారీ చేసిన విషయం విధితమే. అయితే దానిలో నష్టాలను పై అధికారులు గమనించాలని గిరిజన లంబాడి ఐక్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. గిరిజన బాలికలు ఉన్న సామాన్య కళాశాలను సీవోఈ చేస్తే ప్రతిభ లేని పిల్లలకు అన్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం ఊరుకోమన్నారు.

గిరిజన విద్యార్థికి ఘన సన్మానం

తలమడుగు, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఝరి పున్నగూడ గ్రామంలోని మాజీ ఎంపీపీ సీడం రాము కుమారుడు సాయి కిరణ్ తమిళనాడు రాష్ట్రంలో ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టా పొందిన సందర్భంగా తలమడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పెందూర్ మాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మోహన్‌రెడ్డి, జైతు పటేల్, రాజు, యువ నాయకుడు జ్ఞానేశ్వర్, దేవురావు పటేల్, గంగన్న పాల్గొన్నారు.

అధైర్య పడకండి ప్రభుత్వం అండగా ఉంటుంది

● **ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాజీ జడ్పీటీసీ**

తలమడుగు , ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): వరదలతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరూ అధైర్యపడవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో భారీ వర్షం కురిసి ఇళ్ళలో నీరు చేరగా బాధిత కుటుంబాలకు పరామర్శించి ఇండ్లు కూలిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వర్షం నీరు ఇండ్లలోకి రాకుండా డోర్లి రోడ్డుపై కల్వర్టు నిర్మిస్తామని హామీనిచ్చారు. అనంతరం రుయ్యాడి గ్రామంలోకుమ్మరి దయాకర్ అనే రైతుది మూడు ఎకరాల పంట వరద నీరుతో కొట్టుకుపోయింది. పంటను పరిశీలించి తనవంతుగా వ్యక్తిగతంగా సహాయం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబన్న, వెంకన్న యాదవ్, పద్మకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వరదలు

(5వ పేజీ తరువాయి)

ఎకరాల్లో పంటనష్టం వాటిలినట్లు బేల మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరద ఉధృతికి నిలిచిన రాకపోకలు

జైనథ్ ఉమ్మడి మండలంలోని సాత్నాల నది ఉదృతంగా ప్రవహించడంతో మండలంలోని తరోడ(బి) బ్రిడ్జి వద్ద గత రెండు రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతోపాటు శనివారం రాత్రి సాత్నాల ప్రాజెక్టుకు గల నాలుగు గేట్లు ఎత్తివేయడం వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. జైనథ్ గ్రామానికి చెందిన దేశెట్టి రాములు, దేశెట్టి అశోక్ పత్తి పంటల్లో భారీగా వరద చేరి పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నది. బహదూర్‌పూర్ వద్దగల పెన్‌గంగా బ్రిడ్జి పై వరద నీరు భారీగా ప్రవహిస్తుంది. దీంతో తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.

రైతులను ఆదుకోవాలి

● **చుక్కబొట్ల ఇస్తారి,రైతు పెండల్‌వాడ**

భారీ వర్షాల కారణంగా పెన్‌గంగా వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. మరో రెండు నెలల్లో చేతికి వచ్చే సోయా, కంది, జొన్న, పత్తి పంటలు వరద నీటికి పూర్తిగా దెబ్బతిన్నాయనారు. ఈ వరదలు పెన్‌గంగా ముంపు గ్రామాల రైతులకు కోలుకోలేని విధంగా పంటలను దెబ్బతిసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాజెక్టు అధికారుల తప్పిదాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి

● **నాగుల రవి, రైతు పెండల్‌వాడ**

భారీ వర్షాలు పడ్డప్పుడే కాకుండా దానికి ముందస్తు ముందుసాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టుల నీరు విడుదల ఏసి ఉంటే పంటలు దెబ్బతినేవి కావన్నారు. ఇందుకు తోడు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర ఇసాపూర్ డ్యాం 17 గేట్లలో 10 గేట్లు మహాగావ్ ప్రాజెక్టులో 10 గేట్లు, ఆదిలాబాద్ జైనథ్, సాత్నాల నాలుగు గేట్లలో నాలుగు గేట్లు తాంసి మత్తడివాగు ప్రాజెక్టులో నాలుగు గేట్లలో నాలుగు గేట్ల ద్వారా వరద నీరు ఒకేసారి ఇడుదల చేశారు. ఇరు రాష్ట్ర ఇరిగేషన్ అధికారులకు కమ్యూనికేషన్ లేక పెండల్‌వాడ వద్ద వరద నీరు బ్యాక్ రావడంతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు.

నీట మునిగిన పత్తి పంట

బోథ్: గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వివిధ గ్రామాల సమీపంలోని వాగులు పొంగి ప్రవహించాయి. దీంతో రైతులు సాగు చేస్తున్న పంట భూముల్లో నీరు నిలవడం జరిగింది. కొన్ని గ్రామాల సమీపంలోని వాగులు ఉప్పొంగి ప్రవహించడం వల్ల ఇసుక మేటలు వేశాయి. మండలంలోని కరత్వాడ, బోథ్, ధన్నూర్ పెద్దవాగు పరిసరాలలో ఉన్న చేలలో నీరు ప్రవహించగా పత్తి పంట దెబ్బతిందని రైతులు వాపోతున్నారు. అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఏది ఏమైనా భారీ వర్షం ఎదుగుతున్న పత్తి పంటకు నష్టం చేకూర్చిందనంటున్నారు. మరో వైపు కడెంనది పరివాహ ప్రాంతాల్లో సైతం భూములు కోతకు గురై పంటలు కొట్టుకుపోయాయని నది పరివాహక ప్రాంతాల రైతులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

పెన్‌గంగా నది ఉగ్రరూపం

(5వ పేజీ తరువాయి)

పెరిగిందని అధికారులు చెబుతున్నారు. కోర్టా చనకా బ్యారేజి వద్ద 7553.680 క్యూసెక్కుల వరద నీరు దిగువకు వెళ్తున్నట్లు అంచనా వేస్తున్నారు. జైనథ్ మండలం పెండల్‌వాడ, కోర్టా, అకోలి, కామాయి, సాంగ్వి, కౌట, కరంజి కాప్రీ, ఉమ్రి బేల మండలం సాంగిడి, బెదోడ, మనియార్‌పూర్, దేగావ్, మద్రా తదితర గ్రామాల్లో వేల ఎకరాల పంటలు నీట మునిగాయి. పెన్‌గంగా నది బ్యాక్ వాటర్ ముంచెత్తడంతో పంటల ముంపు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే ఎదుగుదలలో ఉన్న పత్తి సోయా పంటలను పెన్‌గంగా నది వరదలు ముంచెత్తడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయలశంకర్

ఆదిలాబాద్‌రూరల్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయలశంకర్ పర్యటించి దెబ్బతిన్న పంటలను, వరదల కారణంగా కొసుకుపోయిన రహదారులను వంతెనలను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు దయాకర్,మడావిరాజు,దవలత్‌వెంకన్న, స్వామి, ముకుంద రావు, హనుమంతరావు, రవీందర్, శ్రీకాంత్, సాయిగౌడ్, అశోక్, మల్లన్న, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం

సిరికొండ , ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను ఆదివారం రోడ్లు, భవనాల శాఖ ఈఈ శివరాం, డీఈ రాజేశ్వర్, డీఎల్పీవో ఫణిందర్ పరిశీలించి సత్వరమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. సిరికొండ మండల కేంద్రం నుండి రాంపూర్, కన్నాపూర్ గ్రామాలకు వెళ్ళే రోడ్డు చిక్మాన్ వాగుపై గల వంతెనల వద్ద భారీగా కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు కోతకు గురి కావడంతో పరిశీలించి వెంటనే తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యం కల్పించడానికి చర్యలు చేపడతామని వారు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, మాజీ మండల అధ్యక్షులు కంచం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, పవర్ ప్రవీణ్, జెల్ల సతీష్, ఎండి రషీద్, హఫీజ్, షఫీ, గంగాధర్, రమేష్, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల పదోన్నతులలో నిబంధనలు తొలగించాలి

ఉట్నూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ ఉపాధ్యాయుల పదోన్నతులలో అడక్యాన్సి తొలగించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం టీజీటీటీఎఫ్ అనేక విధాలుగా కార్యక్రమాలు చేస్తున్నదని టీజీటీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్‌చంద్రకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కనసాగిస్తునే ఉంటామని జాదవ్ చంద్రకాంత్ తెలిపారు. మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు పదోన్నతి రిజర్వేషన్‌లలో జరుగుతున్న అన్యాయం పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు లోబడి ఏజెన్సీ ప్రాంతంలో నియమకాలు గాని, పదోన్నతులు గాని స్థానిక గిరిజన అభ్యర్థులకు ఇవ్వాల్సిందేనన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏజెన్సీ హక్కులకు విరుద్ధంగా ఉందని, తమిళనాడు రిజర్వేషన్ విషయంలో, 35(ఏ), 370 వంటి ఆర్టికల్ లోబడి జమ్ముకాశ్మీర్‌కి రాజ్యాంగం ఇచ్చిన ప్రత్యేక హోదా విషయంలో జోక్యం చేసుకుని సుప్రీంకోర్టు బలమైన ఏజెన్సీ చట్టాల విషయంలో ఎందుకు జోక్యం చేసుకుంటుందని అన్నారు. ఈ జీవోలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పదోన్నతుల విషయంలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ నిబంధనలే పదోన్నతి రిక్రూట్మెంట్ నిబంధన కింద అమలు చేస్తేనే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్ దక్కుతాయన్నారు. సమావేశంలో టీజీటీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్‌రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి, జాదవ్‌అనార్సింగ్, రాథోడ్‌గోకుల్, జిల్లా ఉపాధ్యక్షులు రాథోడ్ గజేందర్, మండల నాయకులు పవన్‌లాల్ ఉన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి



ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణుడు



ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న యువకులు

కుబీర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కనోబా గల్లీలో గల శ్రీకృష్ణ మందిరంలో ఆదివారం జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూల విరాట్‌కు పంచామృత స్నానంతో పటు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణుడి వేషాదారణలో ఉన్న చిన్నారిచే ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల పీరాజీ, నిరంజన్, తిప్ప బోజన్న, నర్సప్ప, గంగాధర్‌పటేల్, పోశెట్టి, చంటీ, గంగాధర్‌స్వామి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

కుంటాల : కుంటాలలో ఆదివారం శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నిర్వహించుకున్న కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఉదయం స్థానిక హనుమాన్ మందిరంలో కాగడ హారతి నిర్వహించి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పల్లకిలో శ్రీకృష్ణ చిత్రపటాన్ని భజ, భజంత్రిలు, బ్యాండు మేళాలతో గ్రామం ప్రధాన వీధుల గుండా స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దౌనెల్లి తండాకు చెందిన సేవాలాల్ యూత్ సభ్యులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని గెలుపొందారు. గెలుపొందిన వీరికి రూ. 10, 100ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అట్లోలి కిష్టయ్య రుక్మిణి, సంజీవ్ కుమార్ ప్రభ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సప్తమి ఉత్సవాల్లో మండలకేంద్రం కుంటాలకు గ్రామాల ప్రజలు కాకుండా



శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

నర్సాపూర్, దిలావర్‌పూర్, భైంసా మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సీఐ నైలు, ఎస్సై అశోక్, కృష్ణా రెడ్డి, గంగాధర్‌ల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే పోటీల్లో గెలుపొందిన వారికి సన్మానించి అభినందించి బహుమతిని అందజేశారు.

ఖానాపూర్ : కృష్ణాష్టమి వేడుకలను ఖానాపూర్‌లో శనివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రానగర్ కాలనీలో పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు, బాలరాముడు, గోప బాలురు, గోపికల వేషధారణలో అలరించారు. మండలంలోని గోసంపల్లె గ్రామంలో శనివారం రాత్రి ఉట్టి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులంతా పలు జట్లుగా ఏర్పడి ఉట్టిని కొట్టారు.

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను శిక్షించాలి

తానూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోసి గ్రామంలో గల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందుతులను శిక్షించాలని అన్నాబాహుసాతే క్రాంతి సేవ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తం బాలేరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదురోజుల క్రితం జరిగిన ఈ ఘటన అవమానవీయమన్నారు. దొరలకు వ్యతిరేఖంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ద్వారా నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించి దుండగులను పట్టుకొని శిక్షించాలన్నారు. లేని యెడల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం దృష్టికి ముధోల్ నియోజకవర్గంలోని అన్ని సంఘాల ద్వారా తీసుకెళ్లామన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



లింబా (కే)లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్

కుంటాల, ఆగస్టు, 17 (ఆంధ్రజ్యోతి) : ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్ కమల్‌సింగ్ అన్నారు. ఆదివారం లింబా (కే) గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇది వరకు ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి త్వరితగతిన నిర్మాణం పనులు ప్రారంభించాలని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి 5 లక్షల రూపాయలు దశలవారీగా ఆర్థిక సాయం అందుతుందని లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగపరుచుకోవాలని సూచించారు.

గ్రామాలు సందర్శించిన అధికారులు

నిర్మల్ రూరల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కౌట్ల(కే), తాంశ, ముజ్గి గ్రామాలను అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

తహసీల్దార్ పర్యటన



కుస్లిలో పర్యటిస్తున్న తహసీల్దార్

నర్సాపూర్(జి), ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తహసీల్దార్ శ్రీకాంత్ తన బృందంతో కలిసి పలు గ్రామాలను సందర్శించి, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. కుస్లి, అంజనీ, గొల్లమాడ, బామ్ని(బి), నందన్ గ్రామాల్లో పర్యటించిన ఆయన వర్షాల వల్ల తలెత్తే సమస్యలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ బృందంలో ఆర్ఐ నవత జ్యోతి, సుమలత, రికార్డ్ అసిస్టెంట్ రాములు, సాయన్న, పంచాయతీ కార్యదర్శులున్నారు.

నష్టపరిహారం అందేలా కృషి

సారంగాపూర్ , ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : గత మూడు రోజులు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌ఆది అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాలలో కురిసిన వర్షానికి నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించి రైతులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో జిల్లా క్రీడల అధికారి

నిర్మల్ రూరల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : అండర్-15 విభాగంలో వరల్డ్ స్కూల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు మండలంలోని డ్యాంగాపూర్‌లో గల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆర్.విక్రమ్, బి.కృష్ణ, ఏ.సికిందర్ ఎంపికయ్యారని. జిల్లా క్రీడల అధికారి భూక్యా రమేష్ తెలిపారు. పోటీలు ఈ నెల 19 నుంచి 20వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో జరుగుతాయని తెలిపారు. విద్యార్థులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ, ఏసీఎంవో శివాజీ, పాఠశాల హెడ్‌మాస్టర్ శైలజ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

క్యూబాకు అండగా నిలుద్దాం

ఖానాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : అమెరికా దాడులతో ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్న క్యూబా దేశానికి అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఖానాపూర్‌లోని వారసంతలో ఆ పార్టీ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా నూతన్ కుమార్ మాట్లాడుతూ... కమ్యూనిస్టుల పాలనలో విద్య, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందజేస్తూ ప్రపంచ దేశాలకు క్యూబా ఆదర్శంగా నిలిచిందన్నారు. అమెరికా అనేక సార్లు దాడులు చేసి ఆ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డాకూర్ తిరుపతి, రైతు సం ఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నర్సయ్య, నాయకులు కే. శ్రీనివాస్, ఎన్. భూమన్న తదితరులున్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడికి ఎమ్మెల్సీ పరామర్శ



నిమ్మల రమేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

ఖానాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్‌ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పరామర్శించారు. ఆదివారం పద్మావతి నగర్‌లోని రమేష్ నివాసంలో ఆయనను పరామర్శించిన ఎమ్మెల్సీ దండే విఠల్ ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. రమేష్ త్వరలో కోలుకొని తిరిగి కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు పోలంపల్లి సచిన్, టి. మణికంఠ, తదితరులున్నారు.

తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న జాన్సన్

పెంబి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాటిగూడ, లోతర్య తాండలలో ఆదివారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ పాల్గొన్నారు. బంజారా పాడి పంటలు బాగా పండాలని, పశువులు బాగుండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి, భూక్యా గోవింద్, విలాస్, సుతారి మహేందర్, గాండ్ల శంకర్, ప్రకాష్ మహారాజ్, ఇస్మాయిల్, రియాజ్, పరుశురాం, శ్రావణ్, రాజేందర్, తదితరులు ఉన్నారు.



తీజ్ ఉత్సవాల్లో జాన్సన్ నాయక్

భైంసా-నిర్మల్ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

● **గొర్ల మందను ఢీకొట్టిన లారీ**

● **ఆరు గొర్రెలు మృతి**

నర్సాపూర్(జి), ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : భైంసా - నిర్మల్ ప్రధాన రహదారిపై పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న గొర్ల మందను వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఆరు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మండల కేంద్రానికి చెందిన జడ్ల రవి సుమారు 70 గొర్ల మందతో సాయంత్రం ఇంటికి వెళ్తుండగా, భైంసా నుండి నిర్మల్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి గొర్రెల మందలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరు గొర్రెలు మరణించగా, మరికొన్నింటికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లారీతో పాటు లారీ డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ ముక్తార్ హైమద్ సంఘటన స్థలానికి వచ్చి పంచనామా నిర్వహించారు.

హ్యాపీ టోల్ గేట్!

» తగ్గిన ఆర్థిక భారం.. చవకగా ప్రయాణం
» వార్షిక 'టోల్' పాస్‌తో వాహన దారులకు ఉపశమనం

దిలావర్‌పూర్, ఆగస్టు17(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి భారంగా మారిన టోల్ రుసుముల నుంచి ఉపశమనం పొందే అవకాశం ఏర్పడింది. టోల్ రుసుముల నుంచి తప్పించుకోవడానికి వాహనదారులు నానా యాతనలు పడుతూ ప్రత్యామ్నాయ రోడ్లను వెతుక్కునే పరిస్థితి తప్పింది. ఇకపై టోల్ ప్లాజాల నుంచి చవకగా ప్రయాణించేందుకు కేంద్ర ప్రభుత్వం వార్షిక టోల్ పాస్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈనెల 15 నుంచి అమలు చేస్తోంది.

వార్షిక టోల్ పాస్‌తో ప్రయోజనం?

కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న వార్షిక టోల్ పాస్‌తో జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కొంతమేర ఆర్థిక భారం తగ్గనుంది. రూ.3,000 చెల్లించి వాహనదారులు ఈ వార్షిక పాస్‌ను పొందే అవకాశం కల్పించింది. దీన్ని పొందిన వారు 200 సార్లు టోల్ ప్లాజాల వద్ద ఉపయోగించుకోవచ్చు. సంవత్సరం మొత్తం దేశవ్యాప్తంగా జాతీయ రహదారిపై ప్రయాణించే వీలు కల్పించింది. ఒకవేళ వార్షిక పాస్ తీసుకున్నవారు ఆరు నెలల లోపు టోల్‌పాస్‌ను 200 సార్లు వినియోగించుకుంటే దానిపరిమితి పూర్తి అవుతుంది. మళ్లీ కొత్త పాస్‌ను పొందే వెసులుబాటును కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఒకవేళ ఫాస్ట్ టాగ్ ఖాతా ఉంటే అందులోనూ లాగిన్ అయ్యే అవకాశముంది. కొత్త ఫాస్ట్ టాగ్ అవసరం లేదు. అయితే ఈవార్షిక టోల్‌పాస్ వాణిజ్య వాహనాలకు వర్తించదని, ఒకవేళ దుర్వినియోగం చేస్తే పాస్ రద్దు అవుతుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు వెల్లడించారు. అలాగే రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలకు, ప్రైవేట్ టోల్‌లకు ఈ వార్షిక టోల్ పాస్ వర్తించదని వారు పేర్కొన్నారు. కేవలం జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల్లో, ఎక్స్‌ప్రెస్ వే లపైనే వార్షిక పాస్ ఉపయోగపడుతుందని చెప్పారు. నిర్మల్ జిల్లా గుండా ఎన్‌హెచ్ 61, ఎన్‌హెచ్ 44లు వెళ్తున్నాయి. ఎన్‌హెచ్ 61పై దిలావర్‌పూర్ వద్ద, ఎన్‌హెచ్ 44పై కడ్తాల్ వద్ద టోల్ ప్లాజాలున్నాయి. నిత్యం ఈ జాతీయ రహదారులు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటాయి.

వార్షిక టోల్ పాస్‌ను ఎలా పొందాలి

వార్షిక టోల్ పాస్‌ను 'రాజ్ మార్గ్ యాత్ర' యాప్‌ను మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకొని ఈయాప్ ద్వారా టోల్ పాస్‌ను పొందవచ్చు. లేదంటే ఎన్‌హెచ్ ఏఐ వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చు. అయితే వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి. రాజ్ మార్గ్ యాత్ర యాప్‌లో కానీ, వైబ్‌సైట్‌లో కానీ సంబంధిత వాహన వివరాలను పొందుపరిచి రూ.3వేలు చెల్లించిన రెండు లేదా మూడు గంటల్లోపు వార్షిక టోల్‌పాస్ పనిచేస్తుంది.


ఎన్‌హెచ్ 61పై దిలావర్‌పూర్ వద్ద ఉన్న టోల్‌ప్లాజా

వార్షిక పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి
● మహ్మద్ బషీర్, మేనేజర్, దిలావర్‌పూర్ టోల్‌ప్లాజా



వాహనదారులు వార్షిక టోల్ పాస్ తీసుకోవడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. దీంతో కొంత మేర ఆర్థిక భారం తగ్గుతుంది. టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. సమయం ఆదా అవుతుంది.

పాస్‌ను దుర్వినియోగం చేస్తే రద్దు అవుతుంది
● రాజ్‌కుమార్‌సింగ్, అకౌంటెంట్, టోల్‌ప్లాజా



వార్షికపాస్‌ను దుర్వినియోగం చేస్తే రద్దు అవుతుంది. రీఫండ్ రాదు. వాణిజ్య వాహనాలకు వార్షిక పాస్‌వర్తించదు. వార్షిక టోల్‌పాస్ పొందినవారు ఒక్కో ప్రయాణానికి టోల్ చెల్లించాల్సిన అవసరంలేదు. వార్షిక ఖర్చు మాత్రమే కానీ అదనపు ఖర్చులు ఉండవు.

వైభవంగా పూర్ణాహుతి సుదర్శన యాగం

నిర్మల్‌రూరల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బాలాజీ వాడలోని శ్రీ అలివేలు మంగ దేవాలయం ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. పూర్ణాహుతి సుదర్శన యాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. లోకకల్యాణం, భక్తుల శ్రేయస్సు కాంక్షిస్తూ నిర్వహించిన ఈ యాగం భక్తి పారవశ్యాన్ని కలిగించింది. టీకే. రామకన్నన్, ఆమెడ శ్రీధర్, మాజీ దేవరకోట చైర్మన్ సుదర్శన్, యాగ సమితి నాయకులు ఆధ్వర్యంలో ఈ సుదర్శన యాగం సంకల్పబద్ధంగా కొనసాగింది. వేద పండితులు శాస్త్రోక్తంగా హోమ క్రతువును నిర్వహించగా, పూర్ణాహుతి యాగానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని యాగ ఫలాన్ని అందుకున్నారు. నాలుగు వారాల ఈయగంలో దాదాపు 30 జంటలు ఫలితాన్ని పొందారు. యాగం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం అన్నప్రసాద దాత ధనానివాళ్ల కుటుంబసభ్యుల ద్వారా వితరణ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, డాక్టర్ ప్రవీణ్, గంధం సుధాకర్, పూసల శ్రీకాంత్, అనిల్ ధనానివాళ్ల, గోనె రాజు, పతికే రమేష్, రాజశేఖర్, శ్రీహరి, శేఖర్, పద్మ, ఏ. విజయలక్ష్మి వంటి ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొన్నారు.


యాగంలో పాల్గొన్న దంపతులు


చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

భైంసా, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో పిల్లలు వ్యాధుల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త చర్యలు పాటించాలని భైంసా ఏరియా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యనిపుణుడు డా.బందెల నరేష్ పేర్కొన్నారు. ఆదివారం భైంసాలోని నర్సింహానగర్ పరిధిలో గల బుద్ధ విహార్ కేంద్రంలో నిర్వహించిన వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలోని వ్యాధులు, వాటి నివారణ చర్యలు, పాటించాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాలు పెరిగిన నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటిని వినియోగించడం ఉత్తమమన్నారు. బయటి ఆహార పదార్థాలను తినడం మానేయాలని అన్నారు. పిల్లలందరూ వ్యక్తిగత సుచి, శుభ్రత పాటించాలే తల్లిదండ్రులు చూడాలన్నారు. ఈ సందర్భంగా బుద్ధవిహార్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో ఏరియా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యనిపుణుడు డా. బందెల నరేష్ 150మందికి పైగా చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు.

ఉబికి వస్తున్న జలధారలు


గుట్ట నుంచి వస్తున్న జలధార

గుడిహత్నూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేకల గండి సమీపంలో గుట్టల నుంచి వస్తున్న జలాధారలు జాతీయ రహదారి గుండా వెళ్తున్న వాహనదారులను చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి ప్రేమికులు వాహనాలు ఆపి జలాధారలను ఆసక్తిగా చూస్తున్నారు. కొంతమంది జలాధారల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సందడి నెలకొంటుంది.

గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుంటాల, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కుంటాల స్థానిక గజ్జలమ్మ ఆలయానికి ఆదివారం భక్తజనం పోటెత్తింది. శ్రావణమాసం ఆఖరి ఆదివారం పురస్కరించుకొని గజ్జలమ్మ ఆలయంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. గజ్జలమ్మకు అభిషేకం, అర్చన నిర్వహించిన అనంతరం గజ్జలమ్మ ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పాపహరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

దిలావర్‌పూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): పాపహరేశ్వర స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు శ్రావణమాసంలో రకరకాల పూజలు చేస్తున్నారు. స్వామివారికి ఎంతో ప్రీతి పాత్రమైన పూజల్లో లక్ష బిల్వ పత్ర అర్చన పూజ ప్రధానమైందిగా భక్తులు భావిస్తారు. లక్ష బిల్వార్చన పూజ చేస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయన్నది భక్తుల విశ్వాసం. ఆదివారం భక్తులు స్వామివారికి లక్ష బిల్వ పత్ర అర్చన పూజలు నిర్వహించారు. మాధవి-శరత్, మోహన్-హేమలత దంపతులు చెరో లక్షబిల్వ పత్రాలతో మొత్తం 2లక్షల బిల్వ పత్రాలతో స్వామి వారిని పూజించారు.


లక్ష బిల్వ పత్ర అర్చన పూజ చేస్తున్న భక్తులు

ఆదమరిస్తే ఆపదే!


గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యశ్వంత్‌గూడ గ్రామపంచాయతీ నుంచి ఖుర్సార్ వరకు చెరువుకట్ట తెగింది. ఆదివారం కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు చెరువుకట్టను పరిశీలించారు. ప్రజలు ప్రమాదకరంగా వరదను దాటవద్దని, జాగ్రత్త వహించాలని గ్రామస్తులు ఫ్లెక్సీని ఏర్పాటుచేశారు.

ఆలయంలో సినీ నటుల పూజలు

దిలావర్‌పూర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): కదిలె పాపహరేశ్వర స్వామిని ఆదివారం హైదరాబాద్ నుంచి వచ్చిన సినీ నటులు ప్రవీణ్, ఐఎస్ దిలీప్ రాజ్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు నంది అడుగు ఆలయాన్ని సందర్శించి నంది అడుగుకు పూజలు నిర్వహించారు. అనంతరం కదిలి పాపహరేశ్వర ఆలయానికి వచ్చిన నటులు పాపహరేశ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. మాత అన్నపూర్ణేశ్వరి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహా వట వృక్షం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ప్రకృతి సోయగాల మధ్య లోలయలో వెలిసిన శ్రీ పాపహరేశ్వర స్వామిని దర్శించుకోగానే ఏదో తెలియని అనుభూతి కలిగిందని నటులు ప్రవీణ్, దిలీప్ రాజ్‌లు అన్నారు. ఇక్కడ ప్రశాంత వాతావరణం, అడవులు బాగా నచ్చాయని తెలిపారు. కాగా నటులను దేవస్థానం తాజా మాజీ చైర్మన్ వెంకట్‌రావు పటేల్, జూనియర్ అసిస్టెంట్ మాధవ్ రావు పటేల్‌లు శాలువాతో సన్మానించగా, అర్చక స్వాములు ఆశీర్వచనాలు పలికారు.


నంది అడుగుకు పూజలు చేస్తున్న నటులు

పొచ్చెర జలపాతానికి సందర్శకుల తాకిడి


రోడ్డుకు ఇరువైపులా నిలిచిన సందర్శకుల వాహనాలు


లోపలికి అనుమతించాలని గేట్ వద్ద వాగ్వివాదానికి దిగిన సందర్శకులు

బోథ్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద ఆదివారం జలపాతం అందాలను తిలకించేందుకు ఇతర జిల్లాల నుంచి పర్యాటకులు తరలి వచ్చారు. అయితే జలపాతం వద్ద ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అటవీ శాఖ అధికారులు అనుమతులు నిలిపివేశారు. దీంతో విషయం తెలియని ఇతర జిల్లాల పర్యాటకులు భారీసంఖ్యలో జలపాతం వద్దకు చేరుకున్నారు. అనుమతులు లేవని సిబ్బంది పేర్కొనడంతో కొద్దిసేపు సందర్శకులు వాగ్వాదానికి దిగారు. చివరకు సందర్శకుల ఒత్తిడిని తట్టుకోలేక సాయంత్రం జలపాతం అందాలను చూసేందుకు అనుమతులు ఇచ్చారు. ఆదివారం సెలవు రోజు కావడంతో జలపాతం అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చారు. వాహనదారులు రోడ్డుపైనే తమ వాహనాలను నిలిపివేశారు. దీంతో కొంతమంది కాలినడకన వెళ్లి జలపాతం అందాలను తిలకించవచ్చారు.


ఆలయం వద్ద నృత్యాలు చేస్తున్న బంజారా మహిళలు

కైలాస్‌టేకిడి ఆలయం వద్ద ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

బోథ్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైలాస్ టేకిడి ఆలయం వద్ద సోమవారం తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గ్రామాల నుంచి బంజారా మహిళలు భారీ సంఖ్యలో గుట్టలపైనున్న ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి మహిళలు తీసుకువచ్చిన గోధుమపంట బుట్టలను రామారావు మహారాజ్ శివునికి నైవేద్యంగా అర్పించారు. అయితే భారీసంఖ్యలో తరలివచ్చిన మహిళలు డప్పు వాయిద్యాల మధ్య భగవన్నామ స్మరణచేస్తూ నృత్యాలు చేశారు. పచ్చని అడవుల్లో దాదాపు ఐదు గంటలపాటు సాగిన ఈ కార్యక్రమంతో భక్తులు ఉప్పొంగి పోయారు. బంజారాల సాంప్రదాయ పండుగను ప్రతీ సంవత్సరం ఇలాగే జరుపుకోవాలని మహారాజ్ సూచించారు.


బుట్టలలో వేసిన గోధుమ పంటను శివునికి అర్పిస్తున్న దృశ్యం

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

నేరడిగొండ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. మండలంలోని మాట్లొద్ది గ్రామానికి చెందిన ఆడే పరుశురాం నాయక్ తెర్వి కార్యక్రమం నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంప్రదాయం ప్రకారం నాయక్ మరణిస్తే వారి కుమారుడైన మనోజ్‌ని నాయక్‌గా నియమించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ కులంలో లేనటువంటి సంప్రదాయం గిరిజన తెగైన లంబాడా జాతిలో నేటికీ కొనసాగుతోందన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, రవీందర్‌రెడ్డి, సురేందర్ యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలున్నారు.


బాధ్యతలు తీసుకున్న మనోజ్‌నాయక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

చామన్‌పెల్లిలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

లక్ష్మణచాంద, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో ఆదివారం హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. చేశారు. ఈ సందర్భంగా స్థాని కంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ ఎర్రరఘు నందన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, స్థానిక మాజీ సర్పంచ్ పడిగెల గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ కొమ్మోజి రమణ, లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ నారాయణ, నాయకులు గంగారాం, గ్రామ స్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో ఆధ్యాత్మిక శోభ

గోపాలకృష్ణ మఠంలో గోకులాష్టమి వేడుకలు

ఆదిలాబాద్‌టౌన్,ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఊరువాడా ఆధ్మాత్మిక శోభ నెలకొంది. పట్టణంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో గోకులాష్టమి పర్వదినాన్ని ఆదివారం పలు ఆధ్మాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భజన కీర్తనలు, భక్తిపాటల నడుమ ఆలయ ప్రాంగణం హరినామ స్మరణతో మారుమోగింది. భక్తులు తమ చిన్నారులను గోపిక కృష్ణుడి వేషధారణలో అలంకరించి తీసుకువచ్చారు. లోకనాథుడైన ఆ జగన్నాథుడిని ప్రత్యేక పూజలతో ఆరాధించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామిజీ నేతృత్వంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోపాలకాలలో చిన్నారులతో కలిసి ఉట్టి కొడుతూ సందడి చేశారు. మఠాధిపతితో పాటు భక్తులు గుబిడి ఆడి ఉత్సాహంగా గడిపారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలనుఅత్యంత వైభవోపేతంగానిర్వహించారు. పట్టణంలోని సంఘ భవనంలో జరిపిన ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక ల వేషధారణలో అలరించారు. భక్తిపాటలకు అనుగుణంగా సాంస్కృతిక నృత్యప్రదర్శనలు చేస్తూ ఆకటుకున్నారు. అనంతరం చిన్నారులు ఉట్టి కొట్టి సందడి చేశారు. శ్రీకృష్ణుడిని ప్రత్యేకపూజలతో ఆరాధించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఉత్సవాల్లో పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో పాటు యాదవ సంఘం ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నారులు ఉట్టి కొడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడె గజేందర్, సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డా.రవికిరణ్‌యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అసుర హన్మాండ్లు యాదవ్, మంచాల మల్లయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.


వేడుకల్లో పాల్గొన్న చిన్నారులతో ఎమ్మెల్యే, మాజీ మంత్రి



● ఖానాపూర్, కడెంలో

ఇసుక దోపిడీ

- ఇసుక తగ్గించి తప్పుడు నివేదికలు
- అధికారుల పాత్రపై అనుమానాలు!
- కొత్త పుంతలు తొక్కుతున్న దందా
- ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత
- విచారణ కోరుతున్న స్థానికులు

డంపులు పోస్తూ... సీజ్ చేయిస్తూ..

ఖానాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్, కడెం ప్రాంతాలలో మళ్లీ ఇసుక మాఫియా తన మార్కును ప్రదర్శిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఇసుకను విక్రయిస్తే వచ్చే డబ్బుల కంటే నిర్మల్, భైంసా లాంటి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తే వచ్చే డబ్బులు ఎక్కువ కావడంతో కొత్త ఎత్తుగడలు వేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలోని ప్రకృతి వనరులను నిర్మల్, భైంసా, నిజామాబాద్ లాంటి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకుగాను ఎప్పటికప్పుడు అక్రమ ఇసుక వ్యాపారంలో కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తూ గుట్టు చప్పుడు కాకుండా అక్రమ దందాకు అనుమతులను సృష్టించుకుంటున్నారని చెబుతున్నారు. ఇటీవల కడెంలో చోటుచేసుకున్న ఓ ఘటన ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోంది. వీరి పథకంలో భాగంగా ముందస్తుగా కొన్నిచోట్ల ట్రాక్టర్లతో ఇసుక డంపులను పోస్తున్నారు. ఆ తర్వాత సదరు అక్రమ ఇసుక వ్యాపారులే అధికారులకు సమాచారం ఇస్తున్నారు. ఇలా సమాచారం ఇచ్చి ఇసుక డంపులను సీజ్ చేయిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఇసుకను సగానికి పైగా తగ్గించి చూపుతూ జిల్లా అధికార యంత్రాంగానికి నివేదిక పంపుతున్నారు. సదరు ఇసుక డంపులలో ఉన్న ఇసుకను తగ్గించి చూపేందుకు క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ప్రతిఫలాన్ని అందజేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ససేమిరా అన్న అధికారులకు రాజకీయ ఒత్తిళ్లు చేయిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వానికి మండలస్థాయి అధికారులు పంపిన నివేదికలతో జిల్లాస్థాయి అధికారులు ఆ ఇసుకకు ధర నిర్ణయించి టెండర్లు వేయాలని ఆదేశాలిస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాలతో టెండర్లు నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారులు ఆ టెండర్ల ప్రక్రియను నామమాత్రంగా ముగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ప్రాంతాల్లో ఎవరెవరు ఇసుక డంపులను పోసుకున్నారో వారు మాత్రమే టెండర్లు దక్కించుకునేలా ముందుగానే ఈ అక్రమార్కులంతా సిండికేట్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ సిండికేట్‌లో భాగంగానే ప్రభుత్వం నిర్ణయించిన ధరపై అదనంగా కేవలం రూ. 8 నుంచి 9 రూపాయల వరకు మాత్రమే టెండర్ పాడి ఇసుకను దక్కించుకున్నట్లు చెబుతున్నారు. దక్కించుకున్న ఈ ఇసుకను నిర్మల్, భైంసా ప్రాంతాలకు అనుమతులు తీసుకొని తరలిస్తున్నట్లు చెబుతున్నారు. కడెంలో కొద్ది నెలల క్రితం అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఈ ఇసుకను టెండర్లు వేసేందుకు జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయి. కలెక్టర్ ఆదేశాలతో జూలై ఒకటవ తేదీన కడెం తహసీల్దార్ కార్యాలయంలో టెండర్లు నిర్వహించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ అసలు కథ ఇక్కడే మొదలైందని చెబుతున్నారు. కడెం మండలంలోని నర్సింగాపూర్ రామాల యం వద్ద నిల్వ ఉంచిన రెండు ఇసుక డంపుల్లో 24 క్యూబిక్ మీటర్ల ఇసుక ఉన్నట్లు అధికారులు నిర్ధారించి కలెక్టర్‌కు నివేదిక పంపించారు. ఈ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ఒక్కో క్యూబిక్ మీటర్‌కు రూ. 600ల చొప్పున ధరను నిర్ణయించారు. ఈ ధర ప్రకారం 24 క్యూబిక్ మీటర్ల ఇసుకకు రూ. 14,400 అవుతుంది. ఇక టెండర్లలో పాల్గొన్న కేవలం ఇద్దరు వ్యక్తులు ఒకరు వంద రూపాయలు వేయగా వారిపై మరొకరు మరో వంద రూపాయలు వేసి కేవలం రూ. 14,600లకు ఇసుకను దక్కించుకున్నారు. ఈ లెక్కన ప్రభుత్వం క్యూబిక్ మీటర్‌కు నిర్ణయించిన ధర రూ.600లపై కేవలం రూ. 8.33లకు అంటే ఒక్క క్యూబిక్ మీటర్ ఇసుక రూ. 608.33లకే దక్కించుకున్నారు. టెండర్ దక్కించుకున్న ఇసుకను తరలించేందుకు ఆగస్టు 11వ తేదీన టీఎస్ 02 యూసీ 0843, టీఎస్ 02 యూసీ 3253 అనే లారీలకు అనుమతి పొందారు. టెండర్లు దక్కించుకున్న తర్వాత ఇసుకను తరలించేందుకు 41 రోజు సమయం తీసుకోవడంపై ఎన్నో అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇక 24 క్యూబిక్ మీటర్లకు టెండర్లు దక్కించుకొని రెండు లారీల నిండుగా ఇసుకను తరలించడం పట్ల ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్కో ట్రాక్టర్‌లో మూడు క్యూబిక్ మీటర్ల ఇసుక పడుతుంది. అలాంటిది ఒక్కో లారీ నిండాలంటే 12 ట్రాక్టర్ల ఇసుక పడుతుందని చెబుతున్నారు. ఈ లెక్కన ఒక్కో లారీలో 36 క్యూబిక్ మీటర్లకు పైనే ఇసుక తరలిస్తున్నారని అర్థమవుతోందని చెబుతున్నారు. ఒక్కో లారీలో 36 క్యూబిక్ మీటర్లు అంటే రెండు లారీలలో కలిపి 72 క్యూబిక్ మీటర్లకు పైనే ఇసుక తరలి వెళ్లినట్లు చెబుతున్నారు. కేవలం 24 క్యూబిక్ మీటర్ల ఇసుకకు మాత్రమే ధర కట్టి టెండర్లు నిర్వహించిన అధికారులు 72 క్యూబిక్ మీటర్ల ఇసుక తరలి వెళ్తుంటే చూసీచూడనట్లు ఎందుకు ఊరుకున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇసుక మాఫియాకు అధికారులకు మధ్య ఓ అవగాహన కుదిరింది అనే ఆరోపణలకు ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందని చెబుతున్నారు. ఖానాపూర్, కడెం ప్రాంతాలలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం ఇసుక దొరకడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ౧ టెండర్ల ప్రక్రియను నిర్వహించిన కడెం తహసీల్దార్‌ను జరిగిన ఘటనపై వివరణ ఇవ్వాలని కోరినప్పటికీ మీడియాకు తాను వివరణ ఇవ్వనని ఏదైనా వివరణ కావాలంటే ఆర్టీఐలో అడగాలని సెలవివ్వడం కొసమెరుపు.

ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించాలి

● సునారికారి రాజేష్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి



ఖానాపూర్, కడెం మండలాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్‌చేసి ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించాలి. సీజ్‌చేసిన ఇసుకను ప్రభుత్వానికి తక్కువగా చూపిస్తూ ఆపై టెండర్లు వేస్తూ అధికారులు అక్రమార్కులకు సహకరించడం సరికాదు. కడెం ఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.



బెల్లాల్ పరిసర ప్రాంతాల్లో ఇసుక డంపులు (ఫైల్)



లారీలలో ఇసుకను తరలిస్తున్న దృశ్యం (ఫైల్)

కడెంలో డ్రోన్‌లతో గాలింపు



డ్రోన్‌ల సహాయంతో గల్లంతైన వ్యక్తిని గాలిస్తున్న దృశ్యం

కడెం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : కడెం ప్రాజెక్టు దిగువ భాగాన చేపలు పట్టడానికి వెళ్లిన గంగాధర్ అనే జాలరి కోసం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల డ్రోన్‌ల సహాయంతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దగ్గరుండి అక్కడి పరిస్థితి డ్రోన్‌ల సహాయంతో పర్యవేక్షించారు. వారి కుటుంబసభ్యులను కలిసి ధైర్యాన్ని ఇస్తూ వీలైనంత తొందరగా వెతికి పట్టుకుంటామని చెప్పారు. అత్యవసర సమయంలో డయల్ 100, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659555ను సంప్రదించాలని సూచించారు.

కడెంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి పర్యటన

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున కడెం ప్రాజెక్టుకు పాండ్వాపూర్ వంతెనను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అధికారులు వర్షాలపై అప్రమత్తంగా ఉన్నారని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

● డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

నిర్మల్ రూరల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్ల వద్దకు వెళ్లవద్దని, స్వర్ణ నది పరివాహక ప్రాంతాలకు వెళ్లద్దని, పాత ఇళ్లలో ఉండవద్దని తెలిపారు. ప్రమాద నివారణలు పాటించి సురక్షితంగా ఉండాలన్నారు.

నిండుకుండలా సదర్మాట్

● రాతి మత్తడి దూకుతూ కనువిందు

ఖానాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేడంపెల్లి శివారులోని దట్టమైన అడవులలో గోదావరి నదిపై నిర్మితమైన అతి పురాతన ఆనకట్ట సదర్మాట్ ఇప్పుడు నిండుకుండలా దర్శనమిస్తోంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నదిలోకి వస్తున్న వరదతో సదర్మాట్ జలకళను సంతరించుకుంది. రాతి మత్తడి పైనుంచి దూకుతున్న వరద నీరు అక్కడికి వచ్చి చూపరులకు కనువిందు చేస్తోంది. ఆనకట్ట రాతి మత్తడి పైనుంచి గోదావరి నదిలోకి దూకేసమయంలో వచ్చే ఆ జల సవ్వళ్లు, చుట్టుపక్కల చెట్లపై ఉండే పక్షుల కిలకిల రావాలు పర్యాటకులను మైమరిపింపజేస్తున్నాయి. సదర్మాట్ వద్ద ఈ సుందర దృశ్యాలు చోటుచేసుకోవడంతో ఇక ఈ పురాతన రాతి మత్తడి అందాలను వీక్షించేందుకు సందర్శకుల తాకిడి పెరగనుంది.



సదర్మాట్ ఆనకట్ట వద్ద రాతి మత్తడి



జీఎన్‌ఆర్‌కాలనీని సందర్శించిన ప్రత్యేక అధికారి హరికిరణ్

జీఎన్‌ఆర్ కాలనీ పరిశీలన

నిర్మల్ రూరల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ అభిలాష అభినవ్, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఆదివారం పట్టణంలోని జీఎన్‌ఆర్‌కాలనీలో ప్రత్యక్షంగా పర్యటించి, పరిశీలించారు. కాలనీలో వరద నీరు ప్రవహించడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూడుసంవత్సరాలుగా భారీవర్షాలతో కాలనీలో చేరిన వరద నీరు, తలెత్తిన ఇబ్బందులను కాలనీవాసులు అధికారులకు వివరించారు. కాలనీలో వరదనీరు ప్రవహించినప్పుడు నీటి పారుదల, మున్సిపల్ శాఖ అధికారులు చేపడుతున్న సహాయక చర్యలపై ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు.

తక్షణ చర్యలకు సిద్ధం : ప్రత్యేక అధికారి

మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపడుతున్నామని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. కాలనీలో వరద నీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్

కాలనీలో వరద నీరు ప్రవహించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ టీములు సిద్ధంగా ఉన్నాయని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9100577132ను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వండి : ఎస్పీ

నిర్మల్ టౌన్ : జిల్లాలో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని జీఎన్‌ఆర్ కాలనీని జిల్లా ఎస్పీ జానకి షర్మిల సందర్శించి, అక్కడున్న కాలనీ వాసులతో మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఏమైన విపత్కర సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ... ఆపత్కాల పరిస్థితులు ఏర్పడితే ప్రాణ నష్టం జరగకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు రోజులు అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో పోలీసు అధికారులను, సిబ్బందిని సిద్ధం చేశాన్నారు. నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రూరల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, పట్టణ ఎస్సై సంజీవ్, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై లింబాద్రి, పోలీసు సిబ్బంది ఉన్నారు.



జీఎన్‌ఆర్ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

గడ్డెన్న ప్రాజెక్టు వరద గేట్ల మూసివేత

భైంసా,ఆగస్టు 17 : ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్రలో వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గడ్డెన్న వాగు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో క్రమక్రమంగా తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో గడ్డెన్న ప్రాజెక్టు వరద గేట్లను మూసివేసి సుద్దవాగులోకి నీటి విడుదలను నిలిపివేశారు. ప్రాజెక్టులోకి శనివారం 10,500 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరగా, 5 వరద గేట్లను ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని సుద్దవాగులోకి వదిలిపెట్టారు. ఆదివారం ఉదయం ఇన్‌ఫ్లో క్రమక్రమంగా తగ్గుముఖం పట్టి 3500 క్యూసెక్కులకు పరిమితమైంది. దీంతో ఉదయం నుంచి ప్రాజెక్టు అధికారులు ఎత్తిన 5 వరద గేట్లను మధ్యాహ్నం నుంచి ఒక్కొక్కటిగా మూసివేశారు. సుద్దవాగులోకి నీటి విడుదల నిలిచిపోయింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 358.7మీటర్లు ఉండగా, ప్రస్తుతం 358.3 మీటర్లుగా ఉంది. వరద నీటి చేరికకు అనుగుణంగా వరద గేట్లను ఎత్తి నీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.



గేట్లు వేసిన గడ్డెన్న ప్రాజెక్టు

జాఫ్రాపూర్ వాగును పరిశీలించిన ఎస్పీ

సోన్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎస్పీ జానకి షర్మిల ఆదివారం జాఫ్రాపూర్ వద్ద గల స్వర్ణ వాగును పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పోలీస్ సిబ్బందిని సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమన్నారు. అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఎస్సై గోపి ఉన్నారు.

పొంగిన వాగులు

కుంటాల, ఆగస్టు, 17 : (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు భారీవర్షం కురిసింది. వర్షానికి వాగులు, వంకలు, ఒర్రెలు పొంగిపొర్లాయి. ఓలా, లింబా (బీ) సమీపంలో గల లోలెవల్ వంతెన పై నుంచి నీరు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తర్వాత నీటిమట్టం తగ్గడంతో రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. తహసీల్దార్ కమల్ సింగ్ లోలెవల్ వంతెన వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహం ఉన్న సమయంలో దాటేందుకు ప్రయత్నించకూడదని సూచించారు. లింబా (కే) గ్రామంలో వర్షం దాటికి కూలిపోయిన ద్రుపతిబాయి ఇల్లును ఆయన పరిశీలించారు. వర్షాలు కురిసే సమయంలో ప్రజలు పాత ఇండ్లలో ఉండకూడదని, పంట పొలాలకు వెళ్లిన సమయంలో రైతులు వాగు ప్రవాహం ఉన్న సమయంలో దాటేందుకు ప్రయత్నించకూడదని గ్రామస్తులకు సూచించారు.



లోలెవల్ వంతెనను పరిశీలిస్తున్న తహసీల్దార్ కమల్‌సింగ్



లింబా (కే)లో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్

గుండెగాం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● తహసీల్దార్ ప్రవీణ్ కుమార్

భైంసా రూరల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుండెగాం గ్రామ సమీపంలో ఉన్న రంగారావు పల్సికర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ అధికం కావడంతో గుండెగాం వంతెన నీటి ప్రభావంతో మునిగిపోయింది. దీంతో భైంసా నుంచి మహాగాం వెళ్లే ప్రయాణికులకు ఆటంకం కలిగింది. రంగారావు పల్సికర్ ప్రాజెక్టు నీటి ప్రవాహనం అధికం కావడంతో గుండెగాం ప్రజలు ఇబ్బందులకు గురై, భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్ష ప్రభావానికి గురైన గుండెగాం వాసులకు అధికారులు స్పందించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



గుండెగాం వంతెనను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

భయాందోళనలో పెంకుటిళ్లవాసులు



పెంకుటిల్లు తడిసిపోకుండా కట్టిన ప్లాస్టిక్ కవర్

భైంసా, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : డివిజన్ పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా పెంకుటిళ్లలో నివాసముంటున్న జనాలు భయాందోళనలు చెందుతున్నారు. క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాల మూలంగా పెంకుటిళ్ల గోడలు తడిసి ప్రమాదకరంగా మారుతుండడంతో బీతిల్లిపోతున్నారు. శుక్రవారం నుంచి కురుస్తున్న వర్షాల మూలంగా అధిక శాతం ప్రాంతాల్లోని పెంకుటిళ్ల గోడలు ప్రస్తుతం తడిసిపోయి ప్రమాదకరస్థితికి చేరుకున్నాయి. గోడలు ఎప్పుడు కూలి పడిపోతాయోనన్న బెంగ పెంకుటిళ్లవాసులకు కంటికి కునుకు లేకుండా చేస్తోంది. వర్షాలు కురుస్తున్న సమయంలో సంబంధిత పెంకుటిళ్లవాసులు దినం వేళల్లో తమ పెంకుటింట్లో ఆందోళన మధ్యనే గడుపుతూ రాత్రి వేళలో మాత్రం తమ తమ ఇండ్లలో కాకుండా సమీప ప్రాంతాల్లోని బంధువులు, మిత్రుల ఇండ్లలో పడుకుంటున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న పెంకుటిళ్లవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో అదే ఇండ్లలో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. గోడలు కూలిపోకుండా తాత్కాలిక ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. తడిసిపోయి ప్రమాదకర స్థితికి చేరుకున్న గోడలు కూలిపోకుండా ఉండేందుకు గాను కర్రలను అడ్డంగా పెడుతూ, ప్లాస్టిక్ కవర్లను కప్పుతూ కాపాడుకునే చర్యలు చేపడుతున్నారు. కొంత మంది ప్రాణభయంతో తమ పెంకుటిళ్లను ఖాళీచేసి అద్దె ఇండ్లలోకి మారిపోతున్నారు. ప్రభుత్వం కాలయాపన విధానాలను విడనాడి పెంకుటిండ్లలో నివాసముంటున్న తమకు వెంటనే ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని బాధితులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

అదుపు తప్పితే ప్రమాదమే

సారంగాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన భారీవర్షానికి సారంగాపూర్ మండల కేంద్రం సమీపంలో నిర్మల్ స్వర్ణ రహదారిపై నిర్మించిన వంతెన తెగిపోయింది. దీంతో ఈ రహదారిపై వాహనాలపై రాకపోకలు సాగించాలంటే వాహనచోదకులు జంకుతున్నారు. వాహనాలపై వెళ్లే సమయంలో వాహనాలు అదుపు తప్పితే చాలు ప్రమాదమేనని వాహనచోదకులు పేర్కొంటున్నారు.



వర్షానికి తెగిపోయిన వంతెన

నేటి ప్రజావాణి రద్దు

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మూడురోజులుగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా జిల్లాలోని పలు మండలా ల్లో నీటి ముట్టడి, రహదారుల దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తడంతో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం వచ్చే సోమవారం యథావిధిగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.